రాగం :

తాళం :

రచన : డా॥ చిల్లర భవానీదేవి

సంగీతం :

గానం :

# 104. నవరంధ్రముల నశ్వరకాయం

ప॥ నవరంధ్రముల నశ్వరకాయం - నమ్మకు దీనిని మనసా

సాయి చరణమే సద్గతి మార్గం - తెలిసి మసలవే మనసా ॥నవ॥

చ॥1 కారడవులలో కడలిహెూరులో - వెలుగే లేని విశ్వతిమిరములో

గురుపదధ్యానం మరువక చేసిన - పథము చూపునే మనసా ॥నవ॥

చ॥2 మధుగీతికలు పాడగలేవు - పదకీర్తనల నుతించలేవు

సాయిసూక్తులే తారకనామం - భవము దీర్చునే మనసా ॥నవ॥

చ॥3 పంచభూతములు సాయిస్వరూపం - లీలాంగణము సాయిధామం

ఊది ఊరట సాయిప్రసాదం - సత్యమెరుగవే మనసా ॥నవ॥